క్లుప్తంగా

మృతుని కుటుంబానికి చేయూత



డిపాజిట్ బాండ్ అందజేస్తున్న అంగన్‌వాడీలు

కోల్‌సిటీ: గోదావరిఖని విఠల్‌నగర్‌లోని అంగన్‌వాడీ ప్రాజెక్ట్ కార్యాలయంలో యూడీసీగా పని చేసిన తాళ్ల సురేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా గురువారం మృతుడి భార్య, పిల్లలకు టీఎన్‌జీవోఎస్ అనుబంధ అంగన్వాడీ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.స్వర్ణలత, ప్రధాన కార్యదర్శి ఆర్.శారద, ఉపాధ్యక్షులు విశ్రాజ్ నౌషిన్, వకుల, ఎం.తిరుమల, సబిత, రాజేశ్వరి, జయసుధ, కె.భాగ్యలక్ష్మి, కె.సుజాత, పుష్ప, వహీం సాహిం, రాజేశ్వరి, రజిత, కె.రమణ పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి



నిరసన తెలుపుతున్న రెండో ఏఎన్‌ఎంలు

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రెండో ఏఎన్‌ఎంల యూనియన్ పిలుపుమేరకు గురువారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్నారనే సమాచారంతో పోలీసులు ఇంటివద్దనే వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌ను తరలించారు. వ్యక్తిగత పూచీకత్తుపై పోలీసులు వదిలేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటుందని, కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన తమకు గుర్తింపు ఇవ్వకపోవడం బాధగా ఉందన్నారు. యూనియన్ జిల్లా నాయకురాలు కవిత, రమాదేవి, గర్రెపల్లి పీహెచ్‌సీ ఇన్‌చార్జి భూలక్ష్మి, నాయకులు శారద ,అరుణ, రాజుభాయ్, రాజేశ్వరి, పద్మాంజలి ఉన్నారు.

బీఎస్పీతోనే పేదలకు న్యాయం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దాసరి ఉష

పెద్దపల్లిరూరల్: బీఎస్పీ అధికారంలోకి వస్తేనే పేదలందరికీ న్యాయం జరుగుతుందని ఆ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ అభ్యర్థి దాసరి ఉష అన్నారు. పలు పార్టీలకు చెందిన నాయకులకు గురువారం బీఎస్పీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అగ్రవర్ణాల వారి మాయమాటలు, ప్రలోభాలకు లొంగకుండా మన ఓట్లు బడుగుల అభ్యున్నతి కోసం పాటుపడే బీఎస్పీకే వేయించి ఎన్నికల్లో గెలుపొందేందుకు పాటుపడాలన్నారు. నాయకులు అజీం, వెంకటనర్సయ్య, ఉమేశ్, రాములు పరిపూర్ణాచారి, కుమారస్వామి, శ్రావణ్‌గీత, నిఖిత, శ్రీలత, లక్ష్మి ఉన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

గోదావరిఖనిటౌన్: రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో రెండోసారి గ్రూప్–1 ప్రిలిమ్స్ రద్దు కావడంతో నిరుద్యోగులు రోడ్డున పడ్డారని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. నగర కార్యదర్శి పిడుగు సిద్ధార్థ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి, గ్రూప్–1 పరీక్షల రద్దుకు నైతిక బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై న్యాయపరమైన విచారణ జరిపించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు బాలాజీ, వంశీ, నితిన్, రాకేశ్, రేవంత్, శివకుమార్ పాల్గొన్నారు.

కొలనూర్‌లో బొడ్డెమ్మ వేడుకలు



ఓదెల: మండలంలోని గ్రామాల్లో బొడ్డెమ్మ వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మహిళలు చప్పట్లు కొడుతూ పాటలు పాడారు.

మైనారిటీ కళాశాలలో మెడికల్ క్యాంపు

గోదావరిఖనిటౌన్: స్థానిక మైనారిటీ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ సరళి విద్యార్థులకు టెస్టులు చేసి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సాధ్వి మైథిలి చదువుపై ఆసక్తి, మానసిక ఒత్తిడి కలగకుండా మెలకువలు విద్యార్థులకు వివరించారు.

కార్మికుల ఆరోగ్యంపై పట్టింపేది?

● సెంటినరీకాలనీలో కానరాని స్వచ్ఛత ● అపరిశుభ్రంగా ఫిల్టర్ బెడ్‌లు



ఫిల్టర్‌బెడ్‌లో అపరిశుభ్రంగా ఉన్న నీరు

రామగిరి: సింగరేణి కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని చెప్తున్న అధికారుల మాటలు ఆచరణలో అమలు కావడం లేదు. స్వచ్ఛత వేడుకలు కేవలం ఫొటోలకే పరిమితం అయ్యాయని కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్నిరోజులుగా సెంటినరీకాలనీలోని కార్మికులు, కార్మిక కుటుంబాలు విషజ్వరాలు, రోగాల బారిన పడుతున్నప్పటికీ పట్టించుకునే వారు కరువయ్యారు. సెంటినరీకాలనీలో సుమారు 2500 మంది కార్మిక కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రతిరోజూ ఫిల్టర్ బెడ్ ద్వారా సుమారు 6లక్షల గ్యాలెన్‌ల నీటిని కాలనీవాసులకు అందిస్తున్నారు. సెంటినరీకాలనీలోని ఫిల్టర్‌బెడ్ ద్వారా కార్మికులకు అందించే నీరు పూర్తి అపరిశుభ్రంగా ఉంది. ఫిల్టర్ బెడ్ చుట్టూ కంచె ఏర్పాటు చేయకపోవడంతో ఆ నీటిలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని కార్మికులు ఆందోళన చేస్తున్నారు. ఆ నీటినే సింగరేణి క్వార్టర్లకు సరఫరా చేయడంతో గత్యంతరం లేక ఆ నీటినే వాడుతూ రోగాల బారిన పడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నామని వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో కార్మికుల సంక్షేమం అమలులో చిత్తశుద్ధి కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఫిల్టర్ బెడ్‌లను శుభ్రపరిచి పరిశుభ్రమైన నీటిని అందించాలని కార్మికులు కోరుతున్నారు.





ఫిల్టర్ బెడ్‌లో చెత్తచెదారంతో అపరిశుభ్రంగా ఉన్న నీరు



ఫిల్టర్ బెడ్ ఆవరణలో ఉన్న కుక్క

రామగుండం పేరు మారిస్తే సహించేది లేదు



డిప్యూటీ మేయర్‌తో వీహెచ్‌పీ నాయకులు

గోదావరిఖనిటౌన్/కోల్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో రామగుండం పేరు మార్పు అంశాన్ని డిమాండ్‌లో చేర్చారని, రామగుండం పేరు మార్పును పాలకవర్గం వెంటనే విరమించుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ఆందోళన చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ బంగి అనిల్‌కుమార్, కమిషనర్ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి మేడగోని రవీందర్, బజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ సంపత్ యాదవ్, నాయకులు రాజు, శ్రీనివాస్, దేవి లక్ష్మయ్య, సంపత్, వెంకట్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల్లో డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను ఇంటింటా ప్రచారం చేపట్టారు. పార్టీ ప్రతినిధులు బొద్దు లింగమూర్తి, బాపు ఉన్నారు.

నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా

కాల్వశ్రీరాంపూర్: రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ మరోసారి గెలిపించాలని ప్రజల రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రజలను కోరారు. గురువారం మండలంలోని అంకంపల్లి, మడిపెల్లి కాలనీ, ఆశన్నపల్లి, పాతమడిపెల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పురుషోత్తం, సర్పంచులు చిరంజీవి, స్వప్న, రమ, రాణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడ్గు రాజకొమురయ్య, పార్టీ ముఖ్య కార్యకర్తలు నర్సింగం, నాగరాజు, వెంకన్న, మోహన్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పల్లెల అభివృద్ధే సర్కార్ ధ్యేయం

సీఎం కేసీఆర్ చొరవతో గ్రామ పంచాయతీలకు మహర్దశ వచ్చిందని, పల్లెల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మొట్లపల్లిలో గురువారం రూ.20లక్షల ఎన్ఆర్‌జీఎస్ నిధులతో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచ్ గోనె శ్యాం, ఎంపీటీసీ బి.కౌసల్య, పంచాయతీ కార్యదర్శి రాజేశ్, ఉపసర్పంచ్ రాందేని మల్లేశ్ పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే లక్ష్యం

నిరుపేదల సంక్షేమానికి రాష్ట్ర సర్కార్ కట్టుబడి ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తారుపల్లి, కాల్వశ్రీరాంపూర్ గ్రామాలకు చెందిన 83 మంది నిరుపేదలైన లబ్ధిదారులకు రెవెన్యూ అధికారులు గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. తహసీల్దార్ జాహెద్‌పాషా, ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, ఆర్ఐ నర్సింగం పాల్గొన్నారు.

బహిరంగ చర్చకు సిద్ధమా!

సుల్తానాబాద్: బీఆర్ఎస్ నాయకులు అవినీతి, అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని డీసీసీ కార్యదర్శి మినుపాల ప్రకాశ్‌రావు సవాల్ విసిరారు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పలువురు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు బహిరంగ చర్చకు సమయం, తేదీ నిర్ణయించాల్సిన బాధ్యత వారికే ఉందని కాంగ్రెస్ నాయకులు రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్, పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్యగౌడ్, సర్పంచ్ దుగ్యాల సంతోష్‌రావు, కుమార్ కిషోర్, బిరుదు రాధాకృష్ణ, రఫీక్, అమీనుద్దీన్, ప్రభాకర్, శ్రీనివాస్, కిరణ్, రాజలింగం, తిరుపతి పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘానికి స్థలం కేటాయింపు

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం 30 గుంటల స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు కట్ట రాజానందం తదితరులకు అందజేశారు. కుమారస్వామి, శ్రీమన్నారాయణ, మునిగంటి కృష్ణ, రేణుక, రమేశ్, సత్యనారాయణ, రాజేందర్, వెంకటేశ్వర్లు, రమేశ్, అనిల్, పూర్ణాచారి, రాజు, వెంకటనర్సయ్య తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

✦10న మండల సర్వసభ్య సమావేశం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 10న ఎంపీపీ బండారి స్రవంతి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజు తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

✦ముదిరాజ్ సభ విజయవంతం చేయాలి

కాల్వశ్రీరాంపూర్: హైదరాబాద్‌లో 8వ తేదీన నిర్వహించే ముదిరాజ్ కులస్తుల ఆత్మగౌరవ సభను వివిధ గ్రామాల్లో ఉన్న ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కలవేన రమేశ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

✦నియామకం

గోదావరిఖని: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాతిపెల్లి రవికుమార్‌ను నియమించారు. ఈమేరకు గురువారం నియామక పత్రాన్ని డీసీసీ అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాగూర్ అందజేశారు.

✦కూరగాయల టోకు, వ్యాపారుల వివాదం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ప్రధాన కూరగాయల మార్కెట్‌లో టోకు, చిల్లర వ్యాపారుల మధ్య గురువారం వివాదం తలెత్తింది. టోకు వ్యాపారులు తాము తెచ్చిన కూరగాయలను చిల్లరగా అమ్ముకునే వారికి విక్రయించడమే కాకుండా వారు కూడా చిల్లరగా అమ్మడంతో తమ వ్యాపారం సాగడం లేదని చిల్లర వ్యాపారులు వాపోతున్నారు. టోకువ్యాపారులు తమను దూషిస్తున్నారంటూ మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డిని కలిసి గోడు వెల్లబోసుకున్నారు. ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యకు పరిష్కారం చూపాలని పోలీసులకు సూచించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి తెలిపారు.

✦విద్యార్థులకు షూ పంపిణీ

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు రావుస్ ఈఎన్‌టీ ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ జీ.వీ.ఎస్.రావు–శ్రీదేవి గురువారం షూ పంపిణీ చేశారు. మంథని చైర్‌పర్సన్ పుట్ట శైలజ, పుట్ట శ్రీహర్ష, ఎంపీపీ లక్ష్మి, సర్పంచ్ సరిత, ఎంపీటీసీలు చంద్రశేఖర్, వెంకటస్వామి, ఎంఈవో సంపత్‌రావు పాల్గొన్నారు.

✦'ఆప్' ఎంపీ అరెస్ట్ అప్రజాస్వామికం

పెద్దపల్లిరూరల్: ఆమ్‌ఆద్మీ పార్టీకి పెరుగుతున్న ఆదరణ ఓర్వలేకనే కేంద్రం ప్రభుత్వం ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్‌ను అరెస్ట్ చేసిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండి సతీశ్ ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందన్నారు.

✦ప్రధాన రహదారికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి

కోల్‌సిటీ: గోదావరిఖని మార్కండేయ కాలనీ ప్రధాన రహదారికి కొండా లక్ష్మణ్ బాపూజీ మార్గ్‌గా నామకరణం చేయడానికి కౌన్సిల్‌లో ప్రతిపాదించాలని కోరుతూ గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం నాయకులు నగర మేయర్ అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ తోపాటు మిగిలిన కార్పొరేటర్లకు వినతి పత్రాలు సమర్పించారు.

✦బాలల చట్టాలను వినియోగించుకోవాలి

సుల్తానాబాద్: బాలల చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని బాలల సంరక్షణ భవన్ జిల్లా కోఆర్డినేటర్ సుగుణ అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీవాణి డిగ్రీ–పీజీ కళాశాలలో బాలల సంరక్షణ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

✦ఉపాధ్యాయులకు సన్మానం

రామగిరి: ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సెంటినరీకాలనీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కల్వచర్ల ప్రగతి పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించారు. మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి, క్లబ్ సభ్యులు ముల్మూరి శ్రీనివాస్, మేకల మారుతి, దొడ్ల శ్రీనివాస్, కళాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

✦పోస్టర్ ఆవిష్కరణ

ముత్తారం: గ్రామీణ ప్రాంతాల్లో ఫొటోగ్రాఫర్ల సేవలు మరువలేనివని ఎస్సై మధుసూదన్‌రావు అన్నారు. 6 నుంచి 8వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరగనున్న ఫొటోగ్రాఫర్ల సభ విజయవంతం చేయాలని గురువారం ముత్తారం పోలీస్‌స్టేషన్‌లో ఫొటో ఎక్స్‌పో పోస్టర్‌ను ఎస్సై ఆవిష్కరించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది



ప్రచారంలో విజయరమణరావు

ఓదెల: కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తామని కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండలంలోని కనగర్తి గ్రామంలో గురువారం గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు నిత్యావసరాల ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచాయని ఆరోపించారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం తప్పదన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చొప్పరి రాజయ్య, మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్, మాజీవైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్, నాయకులు సుమన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కిశోర్, రాజు, చింటు, సాదిక్, కొమురయ్య, రాహుల్ పాల్గొన్నారు.

అప్పన్నపేటలో శోభాయాత్ర



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం అప్పన్నపేటలో గురువారం రాములోరి శోభాయాత్ర నిర్వహించారు. గ్రామంలో పునర్ నిర్మాణం చేస్తున్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రతిష్ఠించేందుకు భారీ రాముడి విగ్రహంతో పాటు ఆలయంలో ప్రతిష్ఠాపన చేసేందుకు సీతారామ, లక్ష్మణుల విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వచ్చేనెలలో విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లిరూరల్: పంచాయతీల్లో కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న తమ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వంతో మాట్లాడాలని డీపీఎం రజాక్ తదితరులు గురువారం ఎంపీ వెంకటేశ్ నేతకు విన్నవించారు. సమస్యలను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని ఎంపీ హామీ ఇచ్చారని రజాక్, తిరుపతిరెడ్డి, కుమారస్వామి తెలిపారు. నాయకులు రమేశ్, సతీశ్, రవీందర్, శౌకత్, సరిత, నిర్మల, విజయ, నూతన, చంద్రశేఖర్, ప్రశాంత్, రాజు ఉన్నారు.

జెడ్పీటీసీకి వినతిపత్రం అందజేత

జూలపల్లి: ఎన్నో ఏళ్లుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేశారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆపరేటర్లు సమ్మె వినతి పత్రాన్ని అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, పంచాయతీ ఆపరేటర్లు శ్రీనివాస్, చంద్రశేఖర్ ఉన్నారు.

జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు

గోదావరిఖని: నియోజకవర్గంలోని జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు మంజూరయ్యేలా చూస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రూ.83లక్షలతో నిర్మించిన నూతన ప్రెస్‌క్లబ్ భవనాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి మరో రూ.30లక్షలు అందిస్తామని పేర్కొన్నారు. ఏసీపీ తుల శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు వంశీ, ప్రధాన కార్యదర్శి పూదరి కుమార్, కోశాధికారి దయానంద్‌గాంధీ, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, జెడ్పీటీసీ ఆముల నారాయణ, నాయకులు కౌశిక హరి, ఇంజపురి పులిందర్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటువేయండి

పాలకుర్తి: సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రం వందేళ్ల ప్రగతిని సాధించిందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. పాలకుర్తి మండలం రామారావుపల్లి, ఈసాలతక్కళ్లపల్లి గ్రామాల్లో గురువారం పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈసాలతక్కళ్లపల్లిలో రూ.60లక్షలతో ప్రధాన రహదారి నిర్మాణం, రామారావుపల్లిలో బీసీ, ఎస్సీ సంఘం భవనాలకు భూమిపూజ చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్ భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చందర్

మహిళల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట



పాలకుర్తి: చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే చందర్



సుల్తానాబాద్‌లో బతుకమ్మ చీరల పంపిణీ

పాలకుర్తి: సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లిలో రూ.8లక్షలతో నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.

ముత్తారం: మండలంలోని మచ్చుపేట, పోతారం, ముత్తారంలో గురువారం మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచులు అందచేశారు.

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని సుగ్లాంపల్లి, పూసాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత గౌడ్ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.

ఎలిగేడు: మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ మండిగ రేణుక, ఎంపీపీ తానిపర్తి స్రవంతి ప్రారంభించారు.

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని కొదురుపాక, నారాయణపూర్, కనుకుల గ్రామాల్లో ఎంపీపీ బాలాజీరావు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లిలో సర్పంచ్ చిట్టబోయిన స్వరూప బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మడిపెల్లి కాలనీలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.

రామగిరి: మండలంలోని లొంకకేసారం సర్పంచ్ ఎండీ మంజూర్ బతుకమ్మ చీరలు అందజేశారు.

ఘనంగా 'కాకా' జయంతి

గోదావరిఖని/రామగిరి/ధర్మారం/ఎలిగేడు/సుల్తానాబాద్/పెద్దపల్లిరూరల్: కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతిని గురువారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. జిల్లాలో ఉన్న ఆయన విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. కాకా ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు.



గోదావరిఖని: పూలమాల వేస్తున్న రాజ్‌ఠాగూర్

పంచాయతీలకు క్రీడా సామగ్రి

జూలపల్లి: గ్రామీణ యువత ప్రభుత్వం కల్పించిన అవకాశాలను వినియోగించుకుని క్రీడల్లో రాణించాలని జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గ్రామ పంచాయతీలకు కేసీఆర్ క్రీడా కిట్లను ఎంపీపీ, వైస్ ఎంపీపీ రమేశ్, ఎంపీడీవో వేణుగోపాలరావుతో కలిసి పంపిణీ చేశారు. సర్పంచులు పద్మశ్యాం, ఎల్లయ్య, రాజయ్య, ఎంపీటీసీలు దండె వెంకటేశం, జ్యోతిబసు, కుమార్, కార్యదర్శులు లచ్చయ్య, సంతోష్, సంధ్య, శరత్ ఉన్నారు.

ముత్తారం: మండలంలోని గ్రామ పంచాయతీలకు మంజూరైన క్రీడా సామగ్రిని గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్, ఎంపీడీవో కలికోట శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఎంపీవో వేణుమాధవ్, జెడ్పీటీసీ చెలుకల స్వర్ణలత అశోక్, సర్పంచుల ఫోరం మండల కన్వీనర్ నూనె కుమార్, వైస్ ఎంపీపీ రవీందర్‌రావు, సర్పంచులు వేల్పూరి సంపత్‌రావు, మేడగోని సతీశ్‌గౌడ్, ఎంపీటీసీ బియ్యని శ్యామల సదానందం పాల్గొన్నారు.

ఓదెల: గ్రామీణ క్రీడాకారులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపీపీ కునారపు రేణుకదేవి అన్నారు. గురువారం ఓదెల మండలపరిషత్ కార్యాలయంలో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌లను పంపిణీ చేశారు. ఎంపీడీవో జి.సత్తయ్య, ఎంపీవో వాజీద్, మాజీ సర్పంచు ఆకుల మహేందర్, కార్యదర్శులు శ్రీకాంత్, సత్యనారాయణరెడ్డి, దిలీప్, ముజాయిద్, రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాదయాత్ర విజయవంతం చేయండి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ చేపట్టిన ప్రజా ఆశీర్వాద పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ కాలనీ నాయకులు కోరారు. గురువారం యైటింక్లయిన్‌కాలనీలోని ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. 6న యైటింక్లయిన్‌కాలనీలోని 15, 16, 17, 18, 19వ డివిజన్లలో పాదయాత్రను ప్రారంభించి 17 వరకు రామగుండంలోని 50 డివిజన్లలో కొనసాగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, చక్రపాణి, కేశవులు, రాములు, తిరుపతిరెడ్డి, సారయ్య నాయక్, రాజు, తిరుపతి, రాజేశం, సునీత, కేతమ్మ, అనిత పాల్గొన్నారు.